## క్లుప్తంగా

### దంత వైద్యులకు ప్రాధాన్యమివ్వాలి



నిజామాబాద్‌నాగారం: రాష్ట్రంలోని దంత వైద్యులకు, విద్యార్థులకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలుసాని మణిదీప్ డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని దంత వైద్య విద్యార్థులకు స్కాలర్‌షిప్ రాక అనేక మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నరన్నారు. రాష్ట్రంలో పీహెచ్‌సీ సెంటర్‌లు ఉన్నాయి కానీ, డెంటల్ యునిట్‌లు మాత్రం లేవన్నారు. ఒక్కో పీహెచ్‌సీ సెంటర్‌లో ఒక్కో డెంటల్ యూనిట్ కేటాయిస్తే ఎంతో మందికి ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం రూ.10లక్షల వరకు పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకంలో డెంటల్ ట్రీట్మెంట్ చేర్చి, దంత వైద్యంపై అవగాహన పెంచాలన్నారు. ఇప్పటి వరకు 33,000 మంది డెంటల్ డాక్టర్లు రాష్ట్రంలో ఉంటే, 10,000 మందికి అసలు కనీస ఉద్యోగ కల్పన లేదన్నారు. దీంతో వారు ఇతర రంగంలో స్థిరపడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దంతవైద్యులు, విద్యార్థులపై దృష్టిసారించాలన్నారు.

### ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి



ఖలీల్‌వాడి: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు జిల్లాలో నేటి నుంచి నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. నగరంలోని ఎన్‌ఆర్‌భవన్‌లో శుక్రవారం కార్యక్రమ పోస్టర్లను విష్కరించారు. నేటి నుంచి జిల్లావ్యాప్తంగా తహసీల్దార్ వద్ద నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు. నాయకులు సుధాకర్, గోదావరి, సంధ్యారాణి, గణేష్, లింగం, విఠల్ ఉన్నారు.

### జీవో 29 ప్రతులు దహనం



నిజామాబాద్‌అర్బన్: నగరంలో శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రభుత్వ ఉద్యోగ నియామకాల జీవో నెంబర్ 29 పత్రాలను యూఎస్‌ఎఫ్‌ఐ నాయకులు దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 29 జీవో ప్రకారం ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. వెంటనే జీవో 29ని రద్దుచేసి, 55ను అమల్లోకి తీసుకురావాలని అన్నారు. నాయకులు పెద్ది సూరి, సిద్ధాల నాగరాజు, మారుతి, సందీప్, వేణుగోపాల్, జవహర్‌సింగ్, నిఖిల్ పాల్గొన్నారు.

### అలుగు పారుతున్న మల్లచెరువు



డిచ్‌పల్లి: మండలంలోని ముల్లంగి(బి) గ్రామంలోగల మల్లచెరువు అలుగు పారుతోంది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వరద చేరడంతో శుక్రవారం మల్లచెరువు అలుగు పారుతోంది. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి పంటలకు సాగునీరు పుష్కలంగా అందుతాయని రైతులు సంతోషంగా ఉన్నారు.

### చెరువులకు ప్రత్యేక పూజలు



మోపాల్: మండలంలోని మంచిప్ప పెద్ద చెరువు, కొండెం చెరువుల్లోకి వర్షాలకు కొత్త నీరు వచ్చి చేరడంతో నిండుకుండలా మారాయి. ఈసందర్భంగా శుక్రవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చెరువుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని కట్ట మైసమ్మకు పూజలు చేసి మేకలను బలి ఇచ్చారు. వీడీసీ ప్రతినిధులు గోపూరి నరేష్ రెడ్డి, దేవిసింగ్, గొల్ల నర్సయ్య, సాయిరెడ్డి, సాయిలు పాల్గొన్నారు.

### ఆర్మూర్ డీఈ కార్యాలయంలో విచారణ

నిజామాబాద్‌నాగారం: జిల్లాలోని ఆర్మూర్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం వరంగల్ డీఈ విజిలెన్సు సంపత్‌రెడ్డి విచారణ చేపట్టారు. పెర్కిట్ సెక్షన్ పరిధిలో లైన్‌ఇన్‌స్పెక్టర్ యాదిరిగిని అకారణంగా సస్పెండ్ చేయడంతో సాక్షిలో కథనాలు వెలువడ్డాయి. విచారణ నివేదికను సైతం మళ్లీ ఆర్మూర్ డీఈకే త్వరలో పంపిస్తామని విజిలెన్సు డీఈ సంపత్‌రెడ్డి తెలిపారు.

# వైభవంగా 'టీఎన్జీవోస్' బోనాల పండుగ




దుర్గాదేవి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, సీపీ కల్మేశ్వర్, ఉద్యోగులు.. బోనాలతో మహిళలు, టీఎన్జీవో నాయకులు

- వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, సీపీ కల్మేశ్వర్

నిజామాబాద్‌అర్బన్: నగరంలో శుక్రవారం టీఎన్జీవో ఆధ్వర్యంలో బోనాల పండుగను ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, ఆలయ కమిటీ చైర్మన్ అలుక కిషన్ దంపతులు, మహిళా ఉద్యోగులు బోనాలతో కలెక్టరేట్ మైదానం నుంచి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో డప్పు వాయిద్యాలు, పోతరాజులు, శివసత్తుల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం బోనాలను పాత కలెక్టరేట్ ఆవరణలోగల నవదుర్గాదేవి అమ్మవారికి సమర్పించి, మొక్కులు చెల్లించారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, సీపీ కల్మేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ చేశారు. జిల్లాలోని ఉద్యోగులకు అమ్మవారి అండదండలు ఎల్లప్పుడూ పుష్కలంగా ఉన్నాయని అలుక కిషన్ పేర్కొన్నారు. పండుగలో పాల్గొన్న ఉద్యోగులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ కమిటీ వైస్ చైర్మన్ అమృతకుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, నాయకులు, పెద్దోల్ల నాగరాజ్, చిట్టి నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఉమా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు




బోనాలతో మహిళా ఉద్యోగులు.. నాయకులు

## నేటి చిత్రం..



రైల్వేకమాన్ నుంచి గంజ్‌కు వెళ్లే రోడ్డుపై గుంతలు

### ప్రమాదకరంగా గుంతలు

నిజామాబాద్ నగరంలోని రైల్వేకమాన్ నుంచి గంజ్‌కు వెళ్లే దారిలో ప్రధాన రోడ్డుపై గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. దీనికి తోడు గుంతల్లో మురికినీరు, వర్షపునీరు చేరడంతో గుంతల లోతు తెలియక ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలను పూడ్చాలని నగరవాసులు కోరుతున్నారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

# ఎమ్మార్పీఎస్ నాయకుల సంబురాలు



తొర్లికొండలో సంబురాలు చేసుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



ధర్మారంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

డిచ్‌పల్లి/మోపాల్/సిరికొండ/జక్రాన్‌పల్లి: ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో సంబురాలు చేసుకున్నారు. పలు గ్రామాల్లో టపాసులు పేల్చి, ర్యాలీలు నిర్వహించారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, ప్రధాని మోదీ చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్, బీజేపీ నేతలు క్షీరాభిషేకం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. మిఠాయిలు పంచిపెట్టారు.



సిరికొండలో..

### సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం..



ఖలీల్‌వాడి: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య అన్నారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీలు, ఎస్టీలు ఈ తీర్పును సంతోషంగా ఆహ్వానిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నాయకులు సుధాకర్, రఘురాం, ఆనంద్ పాల్గొన్నారు.

### సామాజిక న్యాయానికి ప్రతిబింబం

ఖలీల్‌వాడి: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును బహుజన లెఫ్ట్ పార్టీ(బీఎల్‌పీ) రాష్ట్ర కమిటీ స్వాగతిస్తునట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ తెలిపారు. నగరంలోని బీఎల్‌పీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగ ఉప కులాలకు భవిష్యత్‌లో విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగంలో సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. మాదిగ దండోరా ఉద్యమ అనుభవాల స్ఫూర్తితో బీసీ కులాల ప్రజలు అన్ని రంగాల్లో సమాన వాటా కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సబ్బని లత, కాంబ్లే మధు, సాయి కాంబ్లే, రాజులు ఉన్నారు.



## ఆధ్యాత్మికం

### నాకతండాలో తీజ్ వేడుకలు



డిచ్‌పల్లి: మండలంలోని నాకతండాలో శుక్రవారం తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. మొలకెత్తిన గోధుమ బుట్టలను యువతులు నెత్తిన పెట్టుకొని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు. తండా పెద్దలు రవి, ప్రేమ్, అమ్రు, గంగా, మోతీలాల్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్లమ్మ ఆలయాల్లో మేయర్ పూజలు



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని నాగారం పోచమ్మ గల్లీలోని పెద్దపోచమ్మ, ఎల్లమ్మగుట్టలోని ఎల్లమ్మ ఆలయాల్లో శుక్రవారం మేయర్ నీతూకిరన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మేయర్ మాట్లాడుతూ.. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు సకాలంలో కురవాలని, ప్రజలను సుఖసంతోషాలతో ఉంచాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

### సిరికొండలో 'పురుగు' పండుగ



సిరికొండ: మండల కేంద్రంలో శుక్రవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 'పురుగు పండుగ', 'కిట్టరెడ్డి పండుగ' నిర్వహించారు. పంటలకు పురుగులు రావొద్దని, పాడి పంట బాగుండాలని కోరుతూ దేవుళ్ల గద్దెల వద్ద వారు పూజలు చేశారు. వీడీసీ చైర్మన్ జలంధర్, ప్రశాంత్‌రెడ్డి, రామలింగం, వినోద్, ఒడ్డెన్న, రాజలింగం, పెంటయ్యగౌడ్, రాజగంగారం, రాజేశ్వర్, గంగాధర్, శంకర్, రాజు, దాసు పాల్గొన్నారు.

# జోరుగా వనమహోత్సవం

- రూరల్ మండలంలో మొక్కలను నాటడంలో అధికారులు బిజీ
- ప్రజలకు పూలు, పండ్ల మొక్కల పంపిణీ



ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటుతున్న కూలీలు

నిజామాబాద్ రూరల్: మండలంలో వనమహోత్సం కార్యక్రమం జోరందుకుంది. మండలంలోని 19 గ్రామ పంచాయతీల పరిధిలో వనమహోత్సవం కింద అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మొక్కలను నాటుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు అధికారులు గ్రామాల వారి నర్సరీలలో పది వేల మొక్కల పెంపకం చేపట్టారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్రామంలో నాలుగు వేల మొక్కలు నాటాలనే లక్ష్యంను విధించారు. ప్రతి గ్రామ పంచాయతీ సిబ్బంది ఆయా మొక్కలను నాటాలి. అదేవిధంగా గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు హోమ్‌సీడ్ కింద ఆరు వేల మొక్కలను పంపిణీ చేయాలి.

**గ్రామాల్లోని ఖాళీ ప్రదేశాల్లో..**

ప్రస్తుతం అన్ని గ్రామాల్లోనూ వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడంలో కార్యదర్శులు , ప్రత్యేక అధికారులు బిజీగా మారారు. గ్రామాల్లో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో నీడనించే వేప, అల్లనేరెడు, మహాగణి మొక్కలను ప్రత్యేకంగా నాటుతున్నారు. ఉన్నతాధికారులు నాటిన మొక్కలను రోజు పర్యవేక్షిస్తున్నారు. అదే విధంగా గ్రామ కార్యదర్శులు గ్రామంలో ఎన్ని మొక్కలు నాటామో సమాచారాన్ని సంబంధిత ఎంపీడీవోలు ఇవ్వాలని అధికారులు పేర్కొంటున్నారు. మండలంలోని గాంధీనగర్, కేశాపూర్ గ్రామాల్లో హరితహరంలో భాగంగా వనమహోత్సవం నిర్వహించారు. మిగిత గ్రామాల్లో వనమహోత్సవంతో పాటు హోమ్‌సీడ్స్‌ను ప్రజలకు అందజేస్తున్నారు. మొక్కలను నాటడంతోపాటు సంరక్షణ బాధ్యత తీసుకోవాలని గ్రామ ప్రత్యేక అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. మండలంలోని 19 గ్రామాల్లో ఇప్పటికే పండ్లు, పూల మొక్కల పంపిణీ కార్యక్రమం పూర్తి అయింది. ప్రతి ఇంటికీ రెండు నుంచి మూడు మొక్కలు గ్రామ పంచాయతీ సిబ్బంది పంపిణీ చేస్తున్నారు. వాటిని ప్రజలు పారేయకుండా ఖాళీ ప్రదేశాల్లో నాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు.

**లక్ష్యం మేర నాటుతున్నాం..**

రూరల్ మండల పరిధిలోని 19గ్రామాల్లో ఇప్పటివరకు వనమహోత్సవంలో భాగంగా 32 వేల మొక్కలను నాటాము. అదే విధంగా 16వేలు హోమ్‌సీడ్స్ మొక్కలను గ్రామాల్లోని ప్రజలకు అందించాం. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలకు సూచించాం. మొక్క నాటిన వెంటనే దాని చుట్టు ట్రీగార్డు, మొక్కకు సాయంగా కర్రను ఏర్పాటు చేస్తున్నాం. రెండు గ్రామాల్లో హోమ్‌సీడ్స్ పంపిణీ ప్రక్రియ కొనసాగుతుంది.

–పద్మ, ఏపీవో, ఈజీఎస్

## మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు | డ్రెస్సడ్ | 160 |
| | (కిలోకు) | లైవ్ | 120 |
| స్కిన్‌లెస్ | 200 | మటన్ | 800 |

## బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 72,400 | వెండి (కిలో) | 89,000 |
| 22 క్యారెట్స్ | 67,710 | – నిజామాబాద్ బిజినెస్ | |

## కూరగాయల ధరలు(రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 25 | 40 | గాజరుగడ్డ | 40 | 60 |
| బెండకాయ | 30 | 50 | పచ్చిమిర్చి | 50 | 70 |
| జీరకాయ | 40 | 60 | దోసకాయ | 20 | 40 |
| దొండకాయ | 35 | 50 | ఆలుగడ్డ | 30 | 50 |
| బీర్నిసుకాయ | 80 | 100 | గోబిగడ్డ | 25 | 50 |
| కాకరకాయ | 30 | 50 | గోబిపువ్వు | 40 | 60 |
| వంకాయ | 50 | 70 | బీట్‌రూట్ | 35 | 60 |
| పాలకూర | 70 | 90 | కరివేపాకు | 50 | 70 |
| మెంతికూర | 50 | 80 | చామగడ్డ | 60 | 80 |
| కొత్తిమీర | 20 | 40 | గోరుచిక్కుడు | 40 | 60 |
| పుదీనా | 60 | 90 | చిక్కుడుకాయ | 70 | 90 |
| క్యాప్సికం | 40 | 60 | | | |

– సుభాష్‌నగర్

## వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | బడ్డీ (తెలుగు) - 1.35, 7.30<br>అరోన్ (హిందీ)- 4.30, 10.20 |
| స్క్రీన్-2 | ఉషా పరిణయం (తెలుగు) - 10.40, కల్కి 2898 2డీ (తెలుగు) - 1.30, రాయన్ (తెలుగు) - 4.50, అలనాటి రామచంద్రుడు (తెలుగు) - 7.40, తిరగబడరసామీ (తెలుగు) - 10.35 |
| స్క్రీన్-3 | డెడ్‌పూల్ - 3డీ (తెలుగు) - 1.30, శివంభజే (తెలుగు) - 4.40, 10.40, కల్కి-2898 ఏడీ (తెలుగు) - 7.20 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.00, 4.45, 10.30, - కల్కి 2898 ఏడీ (3డీ తెలుగు) - 1.00, శివంభజే (తెలుగు) - 7.45 |
| స్క్రీన్-2 | శివంభజే (తెలుగు)- 10.50, 4.35, 10.20, బడ్డీ (తెలుగు)- 1.35, 7.20 |
| స్క్రీన్-3 | అరోన్ (హిందీ) - 10.20, 7.00, 10.10, విరాజి (తెలుగు) - 1.30, అలనాటి చంద్రుడు (తెలుగు) - 3.50 |
| స్క్రీన్-4 | లారీ (తెలుగు)-10.05, రాయన్ (తెలుగు) - 1.50, తిరగబడరసామీ (తెలుగు) - 5.00, ఉషాపరిణయం (తెలుగు) - 7.35, యావరేజ్ స్టూడెంట్ నాని (తెలుగు) - 10.40 |
| దేవి | రాయన్ (తెలుగు) |
| నటరాజ్ | తిరగబడిరసామీ (తెలుగు) |
| విజయ్ | కల్కి-2898 ఏడీ(తెలుగు) |

# ఘనంగా సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు




సుదర్శన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు.. మోపాల్‌లో మాట్లాడుతున్న గంగారెడ్డి

ఖలీల్‌వాడి/సిరికొండ/ధర్పల్లి/మోపాల్/సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలోని జిల్లా కాంగ్రెస్ భవన్‌లో పార్టీ నేతలు కేక్ కట్ చేసి, సంబురాలు నిర్వహించారు. అలాగే పలు గ్రామాల్లోనూ పార్టీ శ్రేణులు కేక్‌లు కటింగ్ చేసి, వేడుకలు నిర్వహించారు. అలాగే సేవా కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సుదర్శన్‌రెడ్డికి తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్‌రెడ్డి, పలువురు జిల్లా నాయకులు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్షిప్తం

### నడిపల్లిలో వైద్య శిబిరం



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి జీపీ కార్యాలయం వద్ద శుక్రవారం నడిపల్లి పల్లె దవాఖానా ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు ఎంఎల్‌హెచ్‌పీ వినీత్, ఏఎన్‌ఎం సుజాత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధుల రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సిరికొండ: మోసపూరిత కాల్స్, మెసేజ్‌లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిరికొండ ఏఎస్సై బాల్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. మీ కుమారుడు లేదా కూతురు డ్రగ్స్‌తో పట్టుబడ్డారని, క్రిమినల్ కేసులో ఇరుక్కున్నారని ఎవరికైనా ఫోన్ వస్తే నమ్మొద్దని తెలిపారు. డబ్బులు కొట్టేయడానికి సైబర్ నేరగాళ్లు ఇలాంటి కాల్స్ చేస్తున్నారన్నారు. అలాంటి బ్లాక్ మెయిల్ కాల్స్‌కు ఎవరు భయపడవద్దని తెలిపారు.

### హసాకొత్తూర్ వాసికి రాష్ట్ర అవార్డు



ఖలీల్‌వాడి: కమ్మర్‌పల్లి మండలంలోని హసాకొత్తూర్ గ్రామానికి చెందిన ఉట్నూర్ నరేష్ రాష్ట్ర ఉత్తమ కమ్యూనిటీ మొబిలైజషన్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఇంఫాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. లోక్ సత్తా అధినేత జయ ప్రకాష్ నారాయణ, సీనియర్ నటులు మురళీ మోహన్ రావు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల పరిశీలన

నిజామాబాద్‌అర్బన్: నిజామాబాద్ మండల ఎంఈవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సేవ్లా నాయక్ శుక్రవారం మొదటిసారి కోటగల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. బడిలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం హెచ్‌ఎం రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు ఎంఈవోను సన్మానించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎంఈవోను సన్మానించారు. మోతే సాయన్న, సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### వాక్ ఫర్ ఇన్నోవేషన్ ర్యాలీ



నిజామాబాద్‌అర్బన్: నగరంలో శుక్రవారం ఇంటింట ఇన్నోవేటర్‌లో భాగంగా వాక్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమం నిర్వహించారు. అసిస్టెంట్ కలెక్టర్ సంకేత్ కుమార్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన నవ కల్పనలు, ఆవిష్కరణలు, ఆలోచనలు వాటిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ తలారి సందీప్‌రాజ్, హరిచరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి



నిజామాబాద్‌నాగారం/డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి: గర్భిణులు, బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలని నిజామాబాద్ అర్బన్ ఇన్‌చార్జి సీడీపీవో నందిని తెలిపారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో సీడీపీవో నందిని పర్యటించి, బాలింతలు, గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. వినాయక్‌నగర్ సెంటర్‌లో అర్బన్ ప్రతినిధి సాందీపనీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

డిచ్‌పల్లి మండలంలోని సుద్దులం అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ మహిళలకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్ అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ ఎస్తేర్‌రాణి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.